**GOVERNMENT OF KARNATAKA**

**KARNATAKA SCHOOL EXAMINATION & ASSESSMENT BOARD**

**MODEL QUESTION PAPER - 2**

**II PUC**

**SUBJECT: TELUGU (05)**

**MAX. MARKS: 80**

**TIME: 3 Hrs.**

---

**సూచన: విభాగము ఎ నందలి ప్రశ్నలకు మొదటిగా రాసిన సమాధానమును మాత్రమే పరిగణింపబడును.**

**I. క్రింది వాటికి సరైన సమాధానములు వ్రాయండి.** **10x1=10**

1. తిక్కన కాలమేది?

(ఎ) 11వ శతాబ్దం (బి) 12వ శతాబ్దం

(సి) 13వ శతాబ్దం (డి) 14వ శతాబ్దం

2. కపోతోపాఖ్యానం కవి రచన ఏది?

(ఎ) రామాయణం (బి) మహాభారతం

(సి) ఉత్తర రామాయణం (డి) శృంగార శాకుంతలం

3. అల్లసాని పెద్దన ఇతర రచన ఏది?

(ఎ) హరికథాసారము (బి) భాగవతం

(సి) భోగినాదండకము (డి) వీరభద్రవిజయము

4. శకుంతల తండ్రిపేరేమి?

(ఎ) కణ్వుడు (బి) రాముడు

(సి) దుష్యంతుడు (డి) లక్ష్మణుడు.

5. వందనులు అనగా ఎవరు?

(ఎ) మనుము (బి) మాములు

(సి) కుమారులు (డి) తండ్రులు

6. వేంకటాచల మహాత్మ్యం నుండి గ్రహించబడిన పాఠం ఏది?

(ఎ) వీడ్కోలు (బి) ఎఱుకత

(సి) సీతాసరిత్యాగం (డి) ప్రవకుడు

7. శృంగారిలోని నదిపేరేమి?

(ఎ) కృష్ణ (బి) కావేరి

(సి) గోదావరి (డి) తుంగ

8. ఎలుకత ఏ నగరానికి వెళ్ళింది?

(ఎ) వెంకటాపురం (బి) కాశి

(సి) నారాయణవరం (డి) రామాపురం

9. వృద్ధమాత వయస్సెంత?

(ఎ) 60 (బి) 70

(సి) 80 (డి) 90

10. హృదయ పరివర్తనము కవి ఎవరు?

(ఎ) పోతన (బి) వేంకటావధాని

(సి) నన్నయ (డి) తిక్కన

**II. క్రింది పదాల ఆధారంగా ఖాళీలను పూరించండి.** **1x5=5**

[పోతన, తిక్కన, దుష్యంతుడు, బాడ ఉగరం, భాగవతం]

11. శకుంతల భర్త ......................................

12. దుష్యంతుడు ఇచ్చిన గుర్తు ......................................

13. భాగవతాన్ని శ్రీరామునికి అంకితమిచ్చిన కవి ....................

14. కనకదాసు జన్మస్థలం ................................

15. పోతన రచించిన కావ్యం ................................

**III. (16) క్రింది వ్యతిరేక పదములను జతపరచి రాయండి.** **1x5=5**

| | |
|---|---|
| a. ఆశ | i. అధైర్యం |
| b. అవివేకం. | ii. సహజం |
| c. అసహజం | iii. నిరాశ |
| d. దగ్గర | iv. వివేకం |
| e. ధైర్యం | v. దూరం |
| | vi. అసహనం |

## విభాగం - బి

**IV. క్రింది వానిలో ఒకదానికి పద్యం పూరించండి.** **1x3=3**

17. అనవుడు ...................................................... ఆత్మలోన్.

18. అవ్విధమెట్టులన్న ..................................... లోకులకెల్ల జూపుచున్.

**V. క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి?** **1x3=3**

19. కేదారేశు భజించితిన్ శిరమున్ గీలించితిన్ హింగళా
పాదాంభోరుహముల్ ప్రయోగులయుం బద్మాక్షు సేవించితిన్
యాదోనాథ సుతాకళత్రు బదరీనారాయణం గంటి నీ
యాదేశం బననేల? చూచితి సమస్తావకాశంబులన్.

20. పదములు లేవు నీ మధుర భావములన్ గొనియాడ నీదుస
న్మదు పదజాలమున్ బొగడ మేల్తర భావము లెందులేవు నీ
హృదయము దోచు నెల్లెడల హెచ్చుగ భాగవతంబునందు నీ
పదముల కంజలించెదను బమ్మెర పోతన భక్తికేతనా!

**VI. క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 3x3=9**

21. ఏమి యాసగొని కాయమునిల్పుదు.

22. కవి వదనమే శివసదనమురా!

23. కొండొక చోటికిం బోవశక్యముగాదు.

24. కనీసం ఆపాటి మర్యాదకూడ వారికి తెలియదంటారా!

## విభాగము - సి

**VII. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి. 4x4=16**

25. "మన హృదయమే మనకు శ్రీ ధర్మ సూత్రం" ఎట్లు?

26. సీత లక్ష్మణుడితో తన మనోవేదనను ఎలాతెల్పింది?

27. పిల్లి చెప్పిన నీతివాక్యాలు రాయండి?

28. చీమ - సీతాకోకచిలుక మైత్రిని వివరించండి?

29. రామన్ బాల్యం - విద్యాభ్యాసం ఎలా ఉంది?

30. ఉగాది పచ్చడి తయారి విధానం తెలుపుము?

**VIII. క్రింది వానిలో ఒక దానిని గూర్చి రాయండి? 1x5=5**

31. ఎవరు దొంగ సారాంశంను తెల్పుము?

32. ఎవరు దొంగలో సబ్ ఇన్స్పెక్టర్ పాత్ర తెల్పుము?

## విభాగం - డి

**IX. క్రింది వానిలో రెండింటిని విడదీసి సంధిపేరు సూత్రం రాయండి. 2x2=4**

33. గిరీశ

34. దేవేంద్ర

35. వనౌషధము

36. అత్యంతము

**X. క్రింది వానిలో రెండింకి సామెతలు రాయండి. 2x2=4**

37. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు

38. పిట్టకొంచెం కూత ఘనం.

39. కలిమికి పొంగరాదు లేమికి క్రుంగరాదు.

40. కోటి విద్యలు కూటికొరకే.

**XI. క్రింది పద్యపాదమునకు గణ విభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో రాయండి. 1x3=3**

41. అడిగి యోజన పరిమాణ మరియు నరసి.

**XII. ఈ క్రింది వానిలోని అలంకారాన్ని వివరించండి. 1x3=3**

42. అయ్యనిమిషనది రత్నాకరమునకేగెడు భంగి గదలిపోవుచునెదురన్

**XIII. క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి. 1x5=5**

**43. దీనిని తెలుగునకు అనువదించండి.**

Health is the basis of success. Health is wealth. Next character, it is the greatest national asset. As citizens, building of character and guarding health should be our primary duty to the nation.

**(లేదా)**

**44. దీనిని సంక్షిప్తీకరించండి.**

అజంతా చిత్రాలలో అధిక భాగం జాతక కథలే. సిద్ధార్థుడుగా జన్మించడానికి పూర్వం గౌతమబుద్ధుడు కొన్ని వందల జన్మలెత్తినాడని బౌద్ధ మతస్తుల నమ్మకం. పూర్వజన్మలలో బుద్ధుని జీవిత చరిత్రలే జాతక కథలు. ఉత్తమ మానవ జన్మలనే కాకుండా పక్షిరాజుగా, గజేంద్రుడుగా, ఎన్నెన్నో జన్మలను ఆయన యెత్తినట్లుగా జాతక కథలు పేర్కొంటాయి. ఈ వివిధ జన్మలలో కొన్నింటికి సంబంధించిన ఘట్టాలను అజంతా చిత్రాల లో

చూడొచ్చు. అయితే అజంతా చిత్రాలన్నీ జాతక కథలే కావు. జాతక కథలతో ఎట్టి సంబంధం లేనివి ఎన్నో ఉన్నాయి. ఇంతే కాదు వెలితిగా కాస్త చోటు కనబడితే చాలు, ఏ ఆకునో, ఏ రెమ్మనో, ఏ పువ్వునో చిత్రించి వేశారు. అది ఇది కాక పోతే, ఆకశతపస్వులు తమ కుంచెతో ఇటొక గీతను అటొక గీతను గీయడం ద్వారానే సౌందర్యసృష్టి చేసారు.

**XIV. క్రింది వానిలో ఒక దానిని గురించి వ్యాసము రాయండి?** **1x5=5**

45. జాతీయ సమైక్యతను గూర్చి ప్రాయుము.

46. ప్రపంచ శాంతి.

*******